క్లుప్తంగా

రైతు వ్యతిరేక విధానాలు ఎండగడుతాం



మాట్లాడుతున్న అన్వేష్‌రెడ్డి

మల్యాల: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగడతామని, రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షుడు అన్వేష్‌రెడి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రానికి చెందిన నల్ల మహిపాల్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో రైతులు విసిగిపోయారని, రైతు వ్యతిరేక విధానాలపై పోరాటంలో ప్రజలు కలిసిరావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వాకిట సత్యంరెడ్డి, మండలాధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, దారం ఆదిరెడ్డి, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు కంచర్ల లక్ష్మణాచారి, ఏనుగు రమేశ్‌రెడ్డి, ఎడిపెల్లి రాజిరెడ్డి, గడ్డం నర్సింహారెడ్డి, అల్లూరి రాజురెడ్డి, తూకుంట్ల రవీందర్ రెడ్డి, ఎండీ.ఇమామ్ పాల్గొన్నారు.

రైతు కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న బ్యాంక్ మేనేజర్

ఇబ్రహీంపట్నం: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రైతు గజ్జ రమేశ్‌కు పీఎంజేజేబీవై ఇన్సూరెన్స్ స్కీమ్ ద్వారా రూ.2లక్షల చెక్కు మంజూరైంది. మండలకేంద్రంలోని కేడీసీసీ బ్యాంక్ వద్ద శుక్రవారం కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ గాంధీ నాయక్, ఎంపీపీ జాజాల భీమేశ్వరి, జెడ్పీటీసీ భారతి రైతు భార్య రాధకు అందజేశారు. కార్యక్రమంలో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ సతీశ్, ఫీల్డ్ అసిస్టెంట్ మారుతి, సర్పంచ్ నేమూరి లత, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ జిల్లాల పవన్, ఉప సర్పంచ్ రాంరెడ్డి, సింగిల్‌విండో కార్యదర్శి మంత్రి సతీశ్‌కుమార్ పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

కొడిమ్యాల: ప్రభుత్వం రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలం పూడూరులోని జగిత్యాల–కరీంనగర్ రహదారిపై శుక్రవారం మండల రైతులు, బీజేపీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 24 గంటల పాటు త్రీ ఫేస్ విద్యుత్ అందించాలని, ఎల్లంపల్లి నీటిని కొండాపూర్ రిజర్వాయర్‌కు సరఫరా చేయాలని, రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.లక్ష రుణమాఫీ వెంటనే అమలు చేయాలని కోరారు. రాస్తారోకోతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడంతో పోలీసులు రైతులకు నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు. నాయకులు ముత్యంరెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి

మెట్‌పల్లి: ఆర్టీసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీఐ లక్ష్మీనారాయణ కోరారు. ఈ మేరకు పట్టణంలోని బస్‌స్టేషన్‌లో వేములవాడ జాతరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను శుక్రవారం సీఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సురక్షిత ప్రయాణం కోసం ఆర్టీసీలో ప్రయాణించాలన్నారు. ఇన్‌చార్జి డీఎం ప్రసూనలక్ష్మి మాట్లాడుతూ జాతర కోసం ప్రత్యేకంగా 20 బస్సులు కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ గట్ల రమేశ్‌తో పాటు సిబ్బంది ఉన్నారు.

కంటివెలుగు శిబిరం ప్రారంభం



శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సరోజన

మల్లాపూర్: మండలంలోని రేగుంట, సంగెం–శ్రీరాంపూర్ గ్రామాల్లో కంటివెలుగు పథకం వైద్యశిబిరాలను ఎంపీపీ కాటిపెల్లి సరోజన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటివెలుగు పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని వైద్యసిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ అధికారి డాక్టర్ వాహిని, కంటివెలుగు ప్రత్యేక వైద్యాధికారులు డాక్టర్ నాగార్జున, డాక్టర్ రాహుల్‌శర్మ, సర్పంచ్‌లు పాలెపు దిలీప్, కుందేల్ల నర్సయ్య, ఎంపీటీసీ గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్లు ఇందిర, శ్రీనివాస్, ఐకేపీ సీసీ సరిత, నాయకులు కాటిపెల్లి ఆదిరెడ్డి పాల్గొన్నారు.

అందని సాగునీరు.. ఎండుతున్న పొలాలు

- అరగుండాల ప్రాజెక్టు తెగిపోవడంతో బీడుగా మారుతున్న భూములు
- ఫలించని అధికారుల ప్రత్యామ్నాయ ఏర్పాట్లు
- పంటకాలువను పెద్దవాగుతో కలపాలని కోరుతున్న రైతన్నలు



తెగిపోయిన అరగుండాల ప్రాజెక్టు



నీళ్లు లేక ఎండుతున్న వరి

సారంగాపూర్: అరగుండాల ప్రాజెక్టు కింద రెండు పంటలు పండే భూముల విస్తీర్ణం 1700 ఎకరాలు. అయితే మొన్నటి వర్షాలకు ప్రాజెక్టు తెగిపోవడంతో దీని కింద రైతులు సాగు చేసింది 500 ఎకరాల కంటే తక్కువే. అయినప్పటికీ సాగు చేసిన పంటలకు సైతం నీరందక పంటలు ఎండిపోతున్నాయి. ప్రాజెక్టు తెగిపోవడంతో అధికారులు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సాగునీరు అందించాలన్న చేసిన పని ఆశించిన మేర సఫలం కాకపోవడంతో రైతులు వేసిన 10 గుంటలు, 20 గుంటల పంటలు కూడా ఎండిపోయాయి. దీంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఏటా రెండు పంటలు..

బీర్‌పూర్ మండలం తాళ్లధర్మారం గ్రామ శివారుల్లో 25ఏళ్ల క్రితం ఎగువ నుంచి వస్తూ వృథాగా పోతున్న పెద్దవాగు, చిన్నవాగులు కలిసే చోట అరగుండాల ప్రాజెక్టును నిర్మించారు. దీంతో ఈ ప్రాజెక్టు కింద తాళ్లధర్మారం, చిత్రవేణిగూడెం గ్రామాల రైతులకు మొన్నటి వరకు ఏటా రెండు పంటలు పుష్కలంగా పండాయి.

ఎండుతున్న పొలాలు..

మొన్నటి వర్షాకాలం భారీ వరదలు రావడంతో పాటు, ఎగువన ఉన్న రోల్లవాగు ప్రాజెక్టు తెగిపోవడంతో వరద ఉధృతికి అరగుండాల ప్రాజెక్టు తుడిచి పెట్టుకుపోయింది. దీంతో రైతులు వానాకాలం ఖరీఫ్ పంటను పూర్తిగా కోల్పోయారు. కనీసం ఈ యాసంగి పంట అయినా పండించుకుందామని ఆశతో ఉండగా, దీనికి అనుగుణంగా నీటిపారుదలశాఖ అధికారులు కూడా అరగుండాల కింద యాసంగికి నీరందించే విధంగా చర్యలు తీసుకుంటామని రైతులకు భరోసా కల్పించారు. దీంతో రైతులు కొంత మేర సాగుచేశారు. కానీ ఇప్పటి వరకు సాగుచేసిన పంటలకు నీరందక పూర్తిగా ఎండిపోతున్నాయి.

ఫలించని ప్రత్యామ్నాయ ఏర్పాట్లు..

తెగిపోయిన అరగుండాల ప్రాజెక్టు ఎగువన 300 మీటర్ల దూరంలో ఉన్న చిన్నవాగు (పాత) మత్తడి నుంచి నేరుగా అరగుండాల ప్రాజెక్టు దిగువన ఉన్న పంట పొలాలకు వెళ్లే కాలువకు వాగునీరు అనుసంధానం చేస్తే పంటలు కాపాడవచ్చన్న ఆలోచనతో ఇంజనీరింగ్ అధికారులు రూ.7లక్షలు వ్యయం చేసి, చిన్నవాగు మత్తడి నుంచి అరగుండాల దిగువన ఉన్న పంట పొలాలకు వెళ్లే కాలువను జేసీబీ సాతో అనుసంధానం చేశారు. కానీ అధికారులు చేసిన ప్రత్యామ్నాయ పని ఏమాత్రం విపలమైంది. పంటలు ఎండిపోతున్నాయి. రైతులు ఆందోళన చెందుతున్నారు. అరగుండాల దిగువన ఉన్న పంట కాలువను పెద్ద వాగుతో కలిపితే సాగునీరు పంటలకు అందుతుందేదని రైతులు అభిప్రాయ పడుతున్నారు. ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకుంటే కొంత వరకైనా రైతులను ఆదుకునే వీలుంటుంది.

పునర్‌నిర్మాణానికి త్వరలో అనుమతి

అరుగుండాల ప్రాజెక్టును పునఃనిర్మించడానికి స్థానిక ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు పంపించగా, రూ.1.41 కోట్ల విడుదలకు ఇంజనీరింగ్ ఇన్ ఛీఫ్ ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

కాలువను పెద్దవాగుతో కలపాలి



నీటిపారుదలశాఖ అధికారులు పంటలకు వెళ్లే కాలువను చిన్నవాగుతో అనుసంధానం చేసినా.. పొలాలకు నీరు చేరడం లేదు. పంట పొలాలకు వెళ్లే కాలువను పెద్దవాగుతో కలిపితే చిత్రవేణిగూడెం, తాళ్లధర్మారం గ్రామాల్లో ప్రస్తుతం సాగైన 500 ఎకరాలకు సాగునీరు అందుతుంది.

– జూపల్లి మల్లేశం, రైతు తాళ్లధర్మారం

పంటలు కాపాడే చర్యలు తీసుకుంటాం



అరగుండాల తెగిపోయినప్పటికీ దాని కింద సాగు చేస్తున్న పంటలను కాపాడే విధంగా చిన్నవాగుతో పంట కాలువను కలిపాం. కొంత ఫలితం వచ్చింది. పెద్దవాగుతో పంటలకు వెళ్లే కాలువను కలిపి పంటలను కాపాడుతాం.

– చక్రూనాయక్, డీఈ, నీటిపారుదలశాఖ

అపర చాణక్యుడు సీఎం కేసీఆర్



ధర్మపురి: కేక్ కట్ చేస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్



జగిత్యాల: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్



కొండగట్టు: మొక్క నాటుతున్న ఎమ్మెల్యే రవిశంకర్

ధర్మపురి: ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో పట్టువీడని రాజకీయ యోధుడిగా నిలుస్తున్న అపర చాణక్యుడు సీఎం కేసీఆర్ అని మంత్రి కొప్పుల ఈశ్వర్ కీర్తించారు. ఈ మేరకు పట్టణంలో శుక్రవారం బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ధర్మపురి శ్రీలక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. అనంతరం ధర్మపురిలోని సమీకృత మార్కెట్‌లో కేక్‌ను కట్ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, ఎంపీపీ, జెడ్పీటీసీలు ఎడ్ల చిట్టిబాబు, బత్తిని అరుణ, వైస్‌చైర్మన్ రామన్న, ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్, మున్సిపల్ కమిషనర్ రమేశ్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో రాష్ట్రం దేశంలోనే నంబర్‌వన్

జగిత్యాల: అభివృద్ధిలో రాష్ట్రం దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందని, దాన్ని సాధించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని భక్తమార్కండేయ ఆలయంలో కేక్ కట్ చేసి పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రక్తదానం కార్యక్రమం ప్రారంభించారు. పండ్లు పంపిణీ చేశారు. జెడ్పీచైర్‌పర్సన్ దావ వసంత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మొక్క నాటిన ఎమ్మెల్యే

కొండగట్టు: కొండగట్టు ఆంజనేయస్వామి వారి ఆలయంలో రాష్ట్ర సీఎం కేసీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వై జంక్షన్ వద్ద రెండు మొక్కలు నాటారు.

కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగిస్తే సహించేది లేదు



మాట్లాడుతున్న నర్సయ్య

మల్లాపూర్: కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగిస్తే సహించేది లేదని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు వంతడుపుల నర్సయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో జరిగిన ఏ ఎన్నికల్లో కూడా పార్టీ కోసం పనిచేయని నాయకులు విమర్శలు చేయడం దారుణమన్నారు. స్థాయి మరిచి విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. సమావేశంలో ఏఎంసీ మాజీ చైర్మన్ సుంకేట నారాయణరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ పూండ్ర లక్ష్మారెడ్డి, నాయకులు మరిపెల్లి మల్లయ్య, సుద్దపెల్లి మల్లయ్య, బాపురం రమేశ్, దొంపల్లి అంజయ్య, సురేశ్, సాయికిరణ్, అమృత్‌రాజ్, నరేశ్, స్వామి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పరీక్షల సమయంలో ఆందోళన వద్దు

జగిత్యాల: విద్యార్థులు పరీక్షల సమయంలో ఆందోళన వద్దని మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ అరుణ్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం విద్యార్థులు పరీక్షల సమయంలో ఆందోళనను ఎలా అధిగమించాలో ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ సరైన ప్రణాళిక లేకుండా చదవడం, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు నెగెటివ్‌గా మాట్లాడటంతో ఇలాంటివి ఏర్పడతాయన్నారు. ప్రతి విద్యార్థికి ఆరోగ్య సిబ్బంది వివరించాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారి సమియొద్దీన్, శ్రీనివాస్, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న శివరాత్రి ఉత్సవాలు

పెగడపల్లి: మండల కేంద్రమైన పెగడపల్లితో పాటు మండలంలోని వెంగళాయిపేట గ్రామంలోని శివాలయాల్లో శివరాత్రి ఉత్సవాలు శుక్రవారం కొనసాగాయి. బ్రాహ్మణోత్తములు గుండి శ్రీనివాస్‌శర్మ, రాజుశర్మ, వినయ్‌శర్మ, మధుకర్, ఆలయ కమిటీ సభ్యులు, శివస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

నగదురహిత లావాదేవీలపై అవగాహన

ఇబ్రహీంపట్నం: నగదు రహిత లావాదేవీలపై శనివారం ఇబ్రహీంపట్నం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఎర్దండిలో, కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో వేర్వేరుగా అవగాహన కల్పించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రవివర్మ, కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ గాంధీ నాయక్ పాల్గొన్నారు.

శివదీక్షాపరుల పాదయాత్ర

కథలాపూర్: మండల కేంద్రానికి చెందిన శివదీక్షాపరులు వేములవాడకు చేరుకునేందుకు శుక్రవారం సాయంత్రం పాదయాత్ర ప్రారంభించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మెట్‌పల్లి: మండలంలోని మేడిపల్లి శివారులో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పట్టణానికి చెందిన విజయ్ అనే యువకుడు మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు విజయ్ బైక్‌పై వస్తుండగా ఎదురుగా ట్రాక్టర్ వచ్చి ఢీకొన్నది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడ్డ అతడిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు.

ఘనంగా శివరాత్రి వేడుకలు



శివుని వేషధారణలో విద్యార్థులు

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ ఈటెక్నో స్కూల్‌లో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శివుని వేషధారణ ధరించారు. కార్యక్రమంలో అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధిహామీ ఉద్యోగులకు పే స్కేలు ఇవ్వాలి

జగిత్యాల: సెర్ప్ మాదిరిగా ఉపాధిహామీ ఉద్యోగులకు పేస్కేలు ఇవ్వాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను ఉపాధిహామీ ఉద్యోగులు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెర్ప్ మాదిరిగా ఉపాధిహామీ ఉద్యోగులకు పేస్కేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అనంతరం సీఎం కేసీఆర్ బర్త్‌డే వేడుకలు నిర్వహించారు. ఉపాధిహామీ జేఏసీ అధ్యక్షుడు తిరుపతిరావు, నాయకులు గంగలక్ష్మణ్, దయాకర్, కోటిరెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న మల్లారెడ్డి

పెగడపల్లి: మండలంలోని బతికెపెల్లి గ్రామానికి చెందిన ఓ పేదింటి అమ్మాయి వివాహానికి స్థానిక కాంగ్రెస్ నాయకుడు నంది మల్లారెడ్డి ఆర్థికసాయం అందించారు. గ్రామానికి చెందిన సోనియా తండ్రి గతంలోనే మృతి చెందాడు. ఇటీవల సోనియాకు వివాహం నిశ్చయమైంది. 22న వివాహం జరగాల్సి ఉంది. వీరి పరిస్థితి తెలుసుకున్న కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి రూ.10వేలు అందజేశారు. నాయకులు బుర్ర రాములు, మద్దెల సుధీర్, తోట మల్లేషం, సుంకె అంజయ్య, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి రెడ్డి డాక్టర్స్ చేయూత



బాండ్ అందజేస్తున్న వైద్యులు

జగిత్యాలరూరల్: జగిత్యాలరూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రైతు గడ్డం జలపతిరెడ్డి ఆయన ఇద్దరు కుమార్తెలతో కలిసి ఆత్మహత్య చేసుకొన్న విషయం విదితమే. కాగా జిల్లా కేంద్రంలోని రెడ్డి డాక్టర్స్.. జలపతిరెడ్డి పెద్ద కూతురు జస్మిత పేరున రూ.1.05లక్షలు డిపాజిట్ చేసి శుక్రవారం కుటుంబ సభ్యులకు బాండ్ అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్లు శైలేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, గురువారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి, రెడ్డి నాయకులు రాంగోపాల్‌రెడ్డి, సర్పంచ్ గడ్డం సరోజనరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం



తలంబ్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



కల్యాణంలో సుంకె రవిశంకర్ దంపతులు

జగిత్యాలటౌన్: పట్టణంలోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవ మూర్తులైన శివపార్వతులను కల్యాణ వేదిక వద్దకు తీసుకుని రాగా, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ముత్యాల తలంబ్రాలు తీసుకువచ్చారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు బట్టు సుధాకర్, కొత్త మోహన్, వీరబత్తిని శ్రీనివాస్, గుడికందుల శ్రీనివాస్, ఉమాపతి, రాములు, మురళి, అరుణ్, అశోక్, ముసిపట్ల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

హిమ్మత్‌రావుపేటలో..

కొడిమ్యాల: మండలంలోని హిమ్మత్‌రావుపేట శివాలయంలో శుక్రవారం శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. చొప్పదండి ఎమ్మెల్యే దంపతులు సుంకె రవిశంకర్–దీవెన, జెడ్పీటీసీ దంపతులు పానుగోటి కృష్ణారావు–ప్రశాంతి, సింగిల్‌విండో చైర్మన్లు మేనేని రాజనర్సింగరావు, పోలు రాజేందర్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న తుల ఉమ

రాయికల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందని ఉమ్మడి జిల్లా జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ అన్నారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ కేంద్రంలో పీఎం మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి వివరించాలని కోరారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మదన్‌మోహన్, మండల అధ్యక్షుడు అన్నవేని వేణు, ప్రధాన కార్యదర్శి ఆకుల మహేశ్, తిప్పిరెడ్డి రాజశేఖర్, ఇన్‌చార్జిలు ఆడెపు సురేశ్, శ్రీరాంగౌడ్, రాజశేఖర్, వేణు, విష్ణు, మల్లేశ్ పాల్గొన్నారు.

గ్రామాలను అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలి



నర్సరీని పరిశీలిస్తున్న ఆర్డీవో వినోద్‌కుమార్

మెట్‌పల్లి: ప్రభుత్వం ఇస్తున్న నిధులతో గ్రామాలను అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలని ఇన్‌చార్జి ఆర్డీవో వినోద్‌కుమార్ సూచించారు. ఈ మేరకు మండలంలోని చౌలమద్ది గ్రామంలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక నర్సరీ, పాఠశాలలను సందర్శించారు. నర్సరీలో హరితహారానికి అవసరమైన మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఎంపీడీవో భీమేశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగారెడ్డి, సర్పంచ్ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా గీతాహవన యజ్ఞం



గీతాహవన యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

బుగ్గారం: మండల కేంద్రంలోని శివారు ప్రాంతంలో కొలువైన శ్రీసాంబశివుని నాగేశ్వరాలయంలో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గీతాహవన యజ్ఞాన్ని అశేష భక్తజనుల మధ్య కనుల పండువగా నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లా రోటిగూడెంకు చెందిన శ్రీహరి మౌన స్వామీజీ, శ్రీసాంబశివ నాగేశ్వరాలయ ఆశ్రమ నిర్వాహకులు శివనాథ్ మహారాజ్ పర్యవేక్షణలో కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు గోపూజ, తులసి పూజ నిర్వహించారు. మహిళలు సామూహిక కుంకుమ పూజలో పాల్గొన్నారు. శ్రీరాంపూర్‌కు చెందిన పండితులు రాజేషం బృందం గీతాపారాయణం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మసర్తి రాజిరెడ్డి, సర్పంచ్ మూల సుమలత, ఎలకుర్తి లక్ష్మీనారాయణస్వామి, శ్రీపాద లక్ష్మీనరసింహశాస్త్రి, పెద్ది నర్సయ్య, ఆలయ అర్చకులు సాత్పడి రంగయ్య, బుగ్గారం రాజయ్యశర్మ పాల్గొన్నారు.

శ్రీకనకసోమేశ్వరస్వామి జాతర మహోత్సవాలు



ఇరుముడితో కొండపైకి వెళ్తున్న దీక్షదారులు

మల్లాపూర్: మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకనకసోమేశ్వర స్వామి జాతర మహోత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. జాతర ఉత్సవాలలో భాగంగా రెండో రోజు శుక్రవారం స్థానిక శ్రీవేంకటేశ్వర ఆలయంలో ఇరుముడి ధరించిన సోమేశ్వర(శివ) దీక్షస్వాములు సోమేశ్వర కొండపైకి తరలివెళ్లారు.

అనంతరం గ్రామపురవీధుల గుండా సోమేశ్వర సంకీర్తనలు, భజనగీతాలు ఆలపిస్తూ ర్యాలీగా కొండపైకి తరలివెళ్లారు. ఆలయ కమిటీ చైర్మన్ సంగ గంగరాజం, జెడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు కొమ్ముల జీవన్‌రెడ్డి, ఎంపీటీసీలు ఆకుతోట రాజేశ్, మరిపెల్లి సత్తెమ్మ, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ ముద్దం శరత్‌గౌడ్, వీఎస్‌ఎస్ చైర్మన్ సిరిపురం రవీందర్, సీనియర్ నాయకులు అల్లూరి ఆదిరెడ్డి, మరిపెల్లి మల్లయ్య, క్యాతం జీవన్‌రెడ్డి, ఎల్ల చిన్నదేవయ్య, క్యాతం సురేశ్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు కొప్పెల రవీందర్, వెల్మల రాజరెడ్డి, బండారి రమేశ్, ముద్దం శ్రీధర్, తోట్ల భూమయ్య పాల్గొన్నారు.

ఆలయానికి రూ.3లక్షలు మంజూరు

ఇబ్రహీంపట్నం: మండలంలోని డబ్బా గ్రామంలో బిల్కుల మల్లన్న ఆలయ నిర్మాణానికి రూ.3లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు జెడ్పీటీసీ కమటం భారతి ప్రొసీడింగ్ పత్రాన్ని శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ లింగంపెల్లి గంగాధర్‌కు అందజేశారు. మాజీ సర్పంచులు పుప్పాల నర్సయ్య, కమటం రమేశ్, ఉపసర్పంచు దేవరెడ్డి, నాయకులు బైననడిపి మల్లయ్య, కోటి అరుణ్, మేకల కిట్టు, నాగారాజు, నర్సయ్య, అశోక్ పాల్గొన్నారు.

పాఠశాలకు గ్రీన్‌బోర్డుల వితరణ

రాయికల్: మండలంలోని కట్కాపూర్ ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన కాశవేని రాజేందర్ అనే ప్రైవేటు ఉపాధ్యాయుడు సుమారు రూ.10వేల విలువ గల రెండు గ్రీన్‌బోర్డులను వితరణగా అందజేశారు. సర్పంచ్ ముద్దసాని రాజమౌళి, హెచ్ఎం దీకొండ మల్లేశం పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను వినియోగించుకోవాలి

మల్లాపూర్: కేంద్ర ప్రభుత్వం తపాలాశాఖ ద్వారా అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచి పోస్టుమాస్టర్ దురిశెట్టి రాజేశం కోరారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని చిట్టాపూర్ తపాలాశాఖ ఆధ్వర్యంలో పోస్టల్ బీమా పథకాలపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టాఫీసుల్లో లభ్యమయ్యే సేవలు, కేంద్రం తపాలాశాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. సర్పంచ్ కడకుంట్ల సాయికుమార్, ఎంపీటీసీ మైన లక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ నేరేళ్ల మోహన్‌రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్, సామాజిక కార్యకర్త విష్ణువర్ధన్ రాజు, కారోబార్ సత్యనారాయణ పాల్గొన్నారు.